# భక్త సంత్ నామదేవుడు

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



**ఈ రోజు సమాధి మందిరంలో పెట్టిన సంత్ నామ దేవుని గురుంచి తెలుసు కుందాం......**

## భక్త నామదేవుడు

నామదేవుడు (క్రీ.శ. 1270 – 1350) మహారాష్ట్రకు చెందిన వాగ్గేయకారుడు. వర్కారీ సాంప్రదాయంలో ప్రముఖుడు. ఈయన జీవితం పై అనేక అస్పష్టతలున్నాయి. ఆయన మరణించిన కొన్ని శతాబ్దాల తరువాత, అనేక అద్భుత సంఘటనలతో కూడిన జీవిత కథలు చాలా వచ్చాయి. కానీ పండితులు ఇందులో సమాచారం, ఒకదానితో ఒకటి పొందికలేకుండా ఉందని అభిప్రాయ పడ్డారు.

నామదేవుడు వైష్ణవ సాంప్రదాయంచే ప్రభావితం అయ్యాడు. ఆయన రాసిన అనేక గీతాలు, భజన పాటలుగా, ప్రాచుర్యం పొందాయి. ఆయన పాటల్లో ముఖ్యంగా ఏకేశ్వరోపాసన, సగుణ బ్రహ్మ, నిర్గుణ బ్రహ్మ తత్వాలు కనిపిస్తాయి. మిగతా గురువులతో కలిసి, ఆయన ప్రారంభించిన వార్కరీ సాంప్రదాయం, ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందింది. ఈ సాంప్రదాయం ప్రకారం, దక్షిణ మహారాష్ట్రలో, సంవత్సరానికి రెండు సార్లు, భక్తులు సామూహికంగా, పండరీపురానికి, పాదయాత్ర చేస్తారు.

నామదేవుడు వైష్ణవ సాంప్రదాయంచే, ప్రభావితం అయ్యాడు. ఆయన రాసిన అనేక గీతాలు, భజన పాటలుగా ప్రాచుర్యం పొందాయి.

ఆయన పాటల్లో ముఖ్యంగా ఏకేశ్వరోపాసన, సగుణ బ్రహ్మ, నిర్గుణ బ్రహ్మ తత్వాలు కనిపిస్తాయి. మిగతా గురువులతో కలిసి, ఆయన ప్రారంభించిన వార్కరీ సాంప్రదాయం, ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందింది. ఈ సాంప్రదాయం ప్రకారం, దక్షిణ మహారాష్ట్రలో, సంవత్సరానికి రెండు సార్లు, భక్తులు సామూహికంగా పండరీపురానికి, పాదయాత్ర చేస్తారు.

నామదేవుడి జీవితం గురించి స్పష్టమైన వివరాలు అందుబాటులో లేవు.

చాలామంది ఆయన 1270 మరియు 1350 మధ్య జీవించి ఉండవచ్చునని భావిస్తున్నారు. కానీ మహారాష్ట్రలోని సంత్ సంప్రదాయాన్ని క్షుణ్ణంగా పరిశోధన చేసిన ఎస్.బి కులకర్ణి, క్రిస్టియన్ నోవెడ్కీ, నామదేవుడు 1207-1287 ల మధ్య, జీవించినట్లుగా భావిస్తున్నారు.
ఇంకా కొంతమంది పండితులు 1425 ప్రాంతంలో జీవించి ఉండవచ్చుననీ, ఆర్. భరద్వాజ్ అనే పండితుడు 1309-1372 లో జీవించి ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

నామదేవుడికి, రాజాయ్ అనే ఆమెతో వివాహం అయింది. వారికి విఠ అనే కొడుకు ఉన్నాడు. వీరిద్దరూ, మరియు నామదేవుడి తల్లి గోనాయ్, ఆయన గురించి రాశారు. ఆయన సమకాలికులైన ఒక శిష్యుడు, ఒక గురువు, ఒక కుమ్మరి కూడా, ఆయన గురించి ప్రస్తావించారు.
అయితే అప్పటి పాలకులు మాత్రం వారి రికార్డులలో, శాసనాలలో ఈయన గురించి ప్రస్తావించలేదు. వార్కరీ సాంప్రదాయం కాని వాళ్ళ రచన, మహానుభవ

సంప్రదాయానికి చెందిన 1278 లో రాయబడిన, లీలా చరిత్ర అనే గ్రంథంలో, ఆయన ప్రస్తావన ఉంది.

ఇంకా 1310లో రాయబడిన, స్మృతిస్థల అనే మహానుభవ సాంప్రదాయ గ్రంథం కూడా, ఈయన గురించి ప్రస్తావించి ఉండవచ్చు. దీని తరువాత 1538లో రాయబడిన మరాఠీ చరిత్ర భకర్ అనే గ్రంథంలో మాత్రమే ఆయన గురించి ప్రస్తావన ఉంది.

పదహారవ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యం పతనమైన తరువాత మరాఠా దేశంలో, నామదేవుడు ప్రముఖ పాత్ర పోషించిన మరాఠీ భక్తి ఉద్యమం, పునరుత్తేజం పొందింది.

జ్ఞానదేవుడు, నామదేవుడు ఇద్దరూ పాండురంగడి భక్తులు. ఇద్దరూ కూడా ఆ స్వామిని కీర్తిస్తూ, వివిధ క్షేత్రాలను దర్శించేవారు. ఈ నేపథ్యంలోనే నామదేవుడిని, 'గోరా కుంభార్' అనే భక్తుడి ఇంటికి తీసుకువెళ్లాడు, జ్ఞానదేవుడు. గోరా భక్తి శ్రద్ధల గురించి, నామదేవుడికి గొప్పగా చెప్పాడు. అయితే ఆయన మాటలను, నామదేవుడు పెద్దగా పట్టించుకోలేదు. పైగా మట్టి కుండలు చేసుకునే వ్యక్తి, తమకన్నా గొప్ప భక్తుడు ఎలా అవుతాడని, వ్యంగంగా మాట్లాడాడు.

దాంతో నామదేవుడి కళ్ళు తెరిపించాలని, జ్ఞానదేవుడు నిర్ణయించుకున్నాడు. మట్టికుండలు కావలసినంతగా కాలాయో లేదోననే విషయాన్ని, చెక్కదిమ్మతో కొట్టి తెలుసుకోవడంలో, గోరాకి ఎంతో అనుభవముందనీ, అలాగే చెక్కదిమ్మతో,

తమ తలని తట్టి, తమ పరిపక్వతను కూడా ఆయన చెప్పగలడని, నామదేవుడితో అన్నాడు. అక్కడున్న వారందరి తలపై, ఆ చెక్కదిమ్మతో తట్టి, పూర్తిగా కాలిన కుండయేదో చెప్పమని, గోరాను కోరాడు.
ఆయన మాటను కాదనలేక, అందరినీ పరీక్షించాడు గోరా. నామదేవుడిని ఉద్దేశించి, ఆయన సగం కాలిన కుండ అని చెప్పాడు. ఆ మాటకు అక్కడున్న వాళ్లంతా నవ్వడంతో, నామదేవుడు ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తన పరిపక్వతను పరీక్షించే స్థాయి గోరాకి లేదంటూ, విసురుగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. నేరుగా పాండురంగస్వామి ఆలయానికి వెళ్లి, గోరా వలన తనకి జరిగిన అవమానాన్ని గురించి, స్వామిచెంత ఆవేదనను వ్యక్తం చేశాడు.

గోరా చెప్పినది నిజమేననీ ... అహంకారం నశించిన చోటు నుంచే, ఆత్మజ్ఞానం కలుగుతుందనీ, గురువు యొక్క అనుగ్రహంతో, దానిని సాధించమని చెప్పాడు పాండురంగడు. దాంతో ఆత్మజ్ఞానాన్ని సాధించడం కోసం, అక్కడి నుంచి బయలుదేరాడు నామదేవుడు. విషయం తెలుసుకున్న జ్ఞానదేవుడు, తన ప్రయత్నం ఫలించినందుకు, మనసులోనే సంతోషించాడు.

నిజం తెలుసుకున్న నామదేవుడు!
పండరీపురంలో ఆవిర్భవించిన, పాండురంగడి భక్తుడు నామదేవుడు. నిరంతరం ఆయన పాండురంగడి నామాన్ని స్మరిస్తూ ఉండేవాడు. కాలినడకన ఎక్కడికి బయలుదేరినా, గమ్యం చేరేవరకూ ఆ స్వామిని కీర్తిస్తూ ఉండేవాడు. ఆయన పాటలనువిని మిగతా భక్తులు తమని తాము మైమరచిపోయేవారు.

ప్రతిరోజు నామదేవుడు నైవేద్యం సమర్పించగానే, సాక్షాత్తు ఆ పాండురంగడే స్వయంగా వచ్చి వాటిని ఆరగించేవాడు. దాంతో తనని మించిన భక్తుడు లేడనే అహంభావం ఆయనలో తలెత్తింది. ఈ నేపథ్యంలో ఒకరోజున ఆయన ఎంతగా ప్రార్థించినా, పాండురంగడు రాలేదు ... నైవేద్యం స్వీకరించలేదు. దాంతో తాను చేసిన అపరాధమేమిటో తెలియక, నామదేవుడు ఆవేదన చెందాడు.

నేరుగా జ్ఞానదేవుడి దగ్గరికి వెళ్లి, జరిగిందంతా ఆయనకి వివరించాడు. తాను సమర్పించిన నైవేద్యం స్వామి స్వీకరించకపోవడానికి గల కారణమేమిటో అర్థంకావడంలేదని అన్నాడు. మరో భక్తుడెవరో స్వామిని పిలిచి ఉంటాడనీ, ఆయన అక్కడికే వెళ్లి ఉంటాడని జ్ఞానదేవుడు చెప్పాడు. తన కన్నా గొప్ప భక్తుడు వుండే అవకాశంలేదని ఆయనతో అన్నాడు నామదేవుడు.

ఆయన కళ్ళు తెరిపించాలనుకున్న జ్ఞానదేవుడు, తన ఆతిథ్యం స్వీకరించి వెళ్లమని నామదేవుడిని కోరాడు. అయితే అందుకు అవసరమైన వంట సామాగ్రి అక్కడ లేకపోవడంతో, ఆలస్యమవుతుందేమోనని అన్నాడు నామదేవుడు. అలాంటిదేవీ లేదంటూ, పాండురంగడిని ప్రార్థించి, మోకాళ్లపై వంగాడు జ్ఞానదేవుడు. ఆయన ఉదరంలో అగ్ని ప్రజ్వరిల్లగా, వీపు పెనంలా వేడెక్కింది.

పొగలు వస్తోన్న జ్ఞానదేవుడి వీపుపై, ఆయన చెల్లెలు వంట పాత్రలు వుంచి, క్షణాల్లో వంట పూర్తిచేసింది. ఈ దృశ్యం చూసి నామదేవుడు ఆశ్చర్యపోయాడు. తనకంటే భక్తిలో జ్ఞానదేవుడు గొప్పవాడనీ, అలాగే తమ ఇద్దరికంటే గొప్ప భక్తుడు కూడా వుండే ఉంటాడని, ఆయనకి అర్థమైంది. అంతటి భక్తుడు ఎక్కడ

ఉన్నాడో తెలుసుకుంటే, స్వామి జాడ తెలిసినట్టేనని, అనుకున్నాడు. అందుకోసం ఆయన అక్కడినుంచే దేశసంచారం మొదలు పెట్టాడు.

పాండురంగడి యొక్క భక్తుడుఅయిన నామదేవుడు, ఇతడు ప్రతీ రోజూ పాండురంగస్వామి ఆలయానికి వెళ్ళి తప్పకుండా అర్చనలు,పూజలు చేసేవాడు. ఇలా కాలం గడుస్తూవుంది ..

కొన్నాళ్ళకు నామదేవుడు ఆలయానికి పోవడం మానివేశాడు.పాండురంగడు నామదేవుణ్ణి పరీక్షించటానికి, ఒక ముసలివాడి వేషంలో అతడి ఇంటికి వెళ్ళాడు. అతణ్ణి మెల్లగా పలకరిస్తూ నామదేవా....నామదేవా.....

ప్రతీరోజూ పాండురంగడి ఆలయానికి వెళ్ళేవాడివి. ఈ మధ్య వెళ్ళడం లేదే? అని అడిగాడు అందుకు నామదేవుడు, స్వామీ ప్రతీ ప్రాణిలో, నా పాండురంగడు ఉండగా ....ఇక ఆలయానికి ఎందుకు, అని చెప్పాడు. అప్పుడు పాండురంగడు సరే అయితే, అన్ని జీవులలో నీ పాండురంగణ్ణి చూస్తున్నావన్నమాట, అంటూ వెనుదిరిగి, ఒక కుక్క రూపంలో నామదేవుడి ఇంటికి వెళ్ళాడు. నామదేవుడు నైవేద్యానికి సిద్ధంగా ఉంచిన రొట్టెలను, నోటిలో కరుచుకొని, కుక్క బయటకు పరుగెత్తింది.అప్పుడు నామదేవుడు పాండురంగా....పాండురంగా....ఆగు....ఆగు....ఆగు అంటూ కుక్క వెంట పరుగెత్తుకుంటూ వెళ్తూ, రొట్టె మాత్రమే తింటే రుచిగా ఉండదు అంటూ, పరుగెత్తి పరుగెత్తి, కుక్కను పట్టుకొని, ఇంటికి తీసుకెళ్ళి, తన తొడపైన కూర్చోబెట్టుకొని, రొట్టెను నేతిలో అద్ది, తృప్తిగా తినిపిస్తున్నాడు.ఈ దృశ్యాన్ని చూసిన ప్రతీ ఒక్కరూ, నామదేవుడికి భగవంతుడిపై గల అచంచలమైన భక్తికి, ప్రతీ ఒక్కరూ పొగిడారు.

అందుకే గీతలో పరమాత్మ, "సర్వభూత సమాత్మానాం"అన్నారు. అనగా సమస్తభూతాల్లో గల పరమాత్మ స్వరూపాన్ని నేను, అని వివరించారు.ప్రతీ జీవిలో పరమాత్మను చూడాలి.

యే మనుష్యః మాం ఆశ్రతః!

తాస్ సర్వేస్యః కర్మ వినాశనః లభై!!

